# ఢిల్లీ డైలాగ్ VIII మంత్రి స్థాయి సదస్సు

ఫిబ్రవరి 18, 2016

1. ASEAN-భారత్ బంధము లోని అన్ని అంశాల పై మేధోమధనం చేసే ప్రముఖ వార్షిక ట్రాక్ 1.5 చర్చా ప్రక్రియ అయిన ఢిల్లీ డైలాగ్ VIII మంత్రి స్థాయి సదస్సు ఎనిమిదవ విడత సమావేశము 18 ఫిబ్రవరి, 2016 సాయంత్రం ఢిల్లీ లో జరిగింది.

2. ఇండోనేసియా నేషనల్ డెవలప్మెంట్ ప్లానింగ్ ఏజెన్సీ హెడ్ మరియు నేషనల్ డెవలప్మెంట్ ప్లానింగ్ మంత్రి, HE Mr సోఫియన్ జలీల్, మయన్మార్ ఉప విదేశాంగ మంత్రి, HE U టిన్ ఊ ల్విన్, థాయిలాండ్ ఉప విదేశాంగ మంత్రి, HE Mr విరసక్డి ఫుత్రకుల్, వియత్నాం ఉప విదేశాంగ మంత్రి HE Mr లే హోయి చుంగ్, లావు PDR ఉప పరిశ్రమల & వాణిజ్య మంత్రి HE Mr సోమ్చిత్ ఇంతమిత్, సింగపూర్ పార్లమెంట్ సభ్యుడు మరియు సింగపూర్-భారత్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ చైర్మన్, HE Mr విక్రం నాయర్, ASEAN సచివాలయము లోని కమ్యూనిటీ & కార్పొరేట్ అఫైర్స్ డిప్యూటీ సెక్రటరీ జనరల్, Dr AKP మోఛ్తాన్, మరియు మలేషియా, ఫిలిపిన్స్, కంబోడియా ఇంకా బ్రూనై నుండి వచ్చిన డెలిగేషన్ ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశానికి గౌరవనీయురాలైన విదేశాంగ మంత్రి, శ్రీమతి సుష్మా స్వరాజ్ ఆతిథ్యం వహించారు. వీరు కాక, గౌరవనీయులైన నాగాలాండ్ ముఖ్య మంత్రి, Mr T R జేలింగ్, గౌరవనీయులైన మిజోరాం ముఖ్య మంత్రి, Mr లాల్ తన్హవ్ల కూడా ఈ సమావేశములో పాల్గొన్నారు. మరియు సంచార & సమాచార విజ్ఞాన మంత్రి, HE శ్రీ రవి శంకర్ ప్రసాద్ మరియు సంస్కృతి రాజ్య మంత్రి (ఇండిపెండెంట్ ఛార్జ్) Dr మహేష్ శర్మ కూడా పాల్గొన్నారు.

3. తన కీ నోట్ ప్రసంగములో, ASEAN స్వర్ణోత్సవం జరుపుకుంటున్న మరియు ASEAN మరియు భారత్ భాగస్వామ్యము రజతోత్సవం జరుపుకుంటున్న 2017 సంవత్సరం ASEAN కు మరియు ASEAN మరియు భారత్ భాగస్వామ్యానికి ప్రత్యేక సంవత్సరమని, గౌరవనీయురాలైన EAM చెప్పారు. తమ "ఆక్ట్ ఈస్ట్ పాలసీ" ద్వారా, ASEAN తో మరియు తూర్పున ఉన్న తమ ఇతర స్నేహితులతో తమ బంధాలపై భారత్ పునరుద్ధరించబడిన దృష్టిని పెడుతున్నదని ఆమె చెప్పారు. మే 2014 లో ప్రధాన మంత్రి మోది ప్రభుత్వం పదవి లోకి వచ్చిన తరువాత, భారత రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి మరియు ప్రధాన మంత్రి 10 ASEAN దేశాలలో 9 దేశాలను సందర్శించారు. ASEAN-భారత్ ఎకనామిక్ కమ్యూనిటీ ఆలోచనను సభ ముందు ఉంచుతూ, ఆమె ASEAN తో మరియు విస్తృత ఆసియ-పసిఫిక్ తో భారత్ యొక్క ఆర్థిక మరియు వాణిజ్య బంధాన్ని పటిష్టం చేయటానికి కాను, ఒక సమతుల్య మరియు ప్రతిష్టాత్మక ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య అంగీకారం ఈ సంవత్సరం ముగించబడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. త్వరలో షిల్లాంగ్ లోని నార్త్ ఈస్టర్న్ హిల్ యూనివర్సిటీ లో ASEAN స్టడీస్ సెంటర్ ప్రారంభించబడుతుందని కూడా EAM ప్రకటించారు.

4. మారిటైమ్ కనెక్టివిటీని పెంచవలసిన మరియు గ్లోబల్ వేల్యూ చైన్స్ ను అభివృద్ధి పరచవలసిన అవసరాన్ని ఇండోనేసియా నేషనల్ డెవలప్మెంట్ ప్లానింగ్ ఏజెన్సీ హెడ్ మరియు నేషనల్ డెవలప్మెంట్ ప్లానింగ్ మంత్రి, HE Mr సోఫియన్ జలీల్ నొక్కి చెప్పారు.

5. "కనెక్టివిటీ : పంచుకొనే భవిష్యత్తు కొరకు బాటలు వేయుట" అనే అంశము పై జరిగిన పానెల్ చర్చలో నాగాలాండ్ ముఖ్య మంత్రి, Mr T R జేలింగ్, మిజోరాం ముఖ్య మంత్రి, Mr లాల్ తన్హవ్ల, మయన్మార్ ఉప విదేశాంగ మంత్రి, HE U టిన్ ఊ ల్విన్, థాయిలాండ్ ఉప విదేశాంగ మంత్రి, HE Mr విరసక్డి ఫుత్రకుల్ మరియు ASEAN సచివాలయము లోని కమ్యూనిటీ & కార్పొరేట్ అఫైర్స్ డిప్యూటీ సెక్రటరీ జనరల్, Dr AKP మోఛ్తాన్, పాల్గొన్నారు. శ్రేయస్సు, అభివృద్ధి, శాంతి మరియు ప్రజల మధ్య సంబంధాలు నేలకొనటంలో కనెక్టివిటీ పోషించే ముఖ్య పాత్ర పై అందరు ఏకిభవించారు.

6. "ASEAN ఎకనామిక్ కమ్యూనిటీ మరియు భారత్ : రీజినల్ వేల్యూ చైన్స్ మరియు ప్రొడక్షన్ నెట్వర్క్స్ ను సమగ్ర పరచుట " అనే అంశము తో సాగిన రెండవ పానెల్ చర్చలో వియత్నాం ఉప విదేశాంగ మంత్రి HE Mr లే హోయి చుంగ్, లావు PDR ఉప పరిశ్రమల & వాణిజ్య మంత్రి HE Mr సోమ్చిత్ ఇంతమిత్, కంబోడియా విదేశాంగ శాఖలో అండర్ సెక్రటరీ ఆఫ్ స్టేట్, HE Mr కాన్ పరిద్, సింగపూర్ పార్లమెంట్ సభ్యుడు మరియు సింగపూర్-భారత్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ చైర్మన్, HE Mr విక్రం నాయర్ మరియు భారత్ లోని రిపబ్లిక్ ఆఫ్ ఫిలిపిన్స్ రాయబారి HE MA తెరేసిత సి. దాజా మాట్లాడారు. ఫలదాయకంగా జరిగిన ఈ చర్చ ఆర్థిక బంధాన్ని పటిష్టం చేయటానికి మరియు సంబంధాలను మరింత ముందుకు తీసుకువేల్లెందుకు కొత్త ఆలోచనలను అందచేసింది.

7. సమావేశములో స్వాగత పలుకులు FICCI యొక్క క్రిత సంవత్సర అధ్యక్షురాలు Dr జ్యోత్స్న సూరి మాట్లాడగా, పానెల్ చర్చల అనంతరం, ఇన్స్టిట్యూట్ ఫర్ డిఫెన్సు స్టడీస్ అండ్ అనల్సిస్ (IDSA) డైరెక్టర్ జనరల్, Mr జయంత్ ప్రసాద్ వోట్ ఆఫ్ థాంక్స్ చెప్పారు.

8. ఈ మంత్రి స్థాయి సదస్సు లో ASEAN దేశాలు మరియు భారత్ నుండి 200 లకు పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

9. ఈ మంత్రి స్థాయి సదస్సు ముందు 17 ఫిబ్రవరి 2016 న ఒక వాణిజ్య సదస్సు జరిగింది మరియు 19 ఫిబ్రవరి 2016 న IDSA న్యూ ఢిల్లీ లో ఒక అకాడమిక్ సెషన్ జరగనున్నది.

10. మరిన్ని వివరాలు 15 ఫిబ్రవరి 2016 న మినిస్ట్రీ విడుదల చేసిన ప్రెస్ రిలీజ్ లో వున్నాయి.

న్యూ ఢిల్లీ
ఫిబ్రవరి 18, 2016